RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 27 బుధవారం సంపుటి : 28 సంచిక : 278



2లో

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే లు

# ప్రశ్నించే గొంతు నొక్కడమే కూటమి ధ్యేయం



### - ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 26): రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని అరాచక కార్యక్రమాలు ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో జరుగుతున్నాయని ప్రశ్నించే గొంతుక నొక్కడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో పెద్దార వీడు పోలీసులు ఆయనపై 41, ఏ నమోదు చేసి నోటీసులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఎటువైపు వెళుతుందో అర్థం కావడం లేదన్నారు. సమస్యలపై అక్రమాలపై ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. రాజ్యాంగబద్ధంగా శాసనసభ్యునిగా తాను గెలుపొందానని ప్రశ్నించడం తమ హక్కు అన్నారు. ప్రజల సమస్యలపై జరుగుతున్న అవినీతిపై ప్రశ్నిస్తే కేసులు పెట్టడం ఇటువంటి రాజకీయం ఎవరు చేయరన్నారు. ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఎన్నికల అనంతరం ఏరు దాటాక తెప్ప తగలేసేలా ప్రవర్తిస్తుందన్నారు. అవినీతి అక్రమాలు అత్యాచారాలలో అధికార ప్రభుత్వం ప్రథమ స్థానంలో నిలిచి చరిత్రలో గుర్తింపు పొందిందని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి కార్యక్రమాలపై ప్రశ్నిస్తే కేసులు నమోదు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు కూడా ఇచ్చిన హామీలు ఎక్కడ అని అడిగే పరిస్థితిలో ఉన్నారని ఇలా నాయకులపై వైకాపా సానుభూతి పరులపై కేసు నమోదు చేస్తే ప్రజలు సైతం భయాందోళనలకు గురై ప్రశ్నించారనే ఆలోచనలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు.. ఒక్కసారి అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆలోచించుకోవాలని ఇలా అన్యాయంగా ధోరణిలో రాజ్యాధికారాన్ని చేపట్టిన ప్రభుత్వాలు కూలిపోయిన పరిస్థితిని గుర్తు చేసుకోవాలన్నారు.హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన ప్రభుత్వం ఆ హామీలు అమలు చేసే దిశగా అధికారాన్ని నిర్వహించాలని అలా కాక కేసులు నమోదు చేస్తూ ప్రజల దృష్టిలో దోషులుగా నిలిచి పోతారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పనితీరు ఎలా ఉందంటే ఆ పార్టీకి చెందిన మురారి పల్లెకు చెందిన నాయకుడు ఉచితంగా మంచినీళ్లు సరఫరా చేస్తుంటే ట్యాంకర్ పై తాను అభిమానించే నాయకుడు రవీంద్ర ఫోటో ఉందనే నెపంతో ఓర్వలేక ట్యాంకర్ల లో విషం కలిపారు. ఈ విషయమై ఆ నాయకుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే ఆ నాయకుడిని చిత్రహింసలు పెట్టిన పెట్టించిన నాయకుడు ఎవరిని ప్రశ్నించారు. అలాగే నాలుగు రోజుల క్రితం ఆ పార్టీకి చెందిన ఒక కార్యకర్త సాక్షాత్తు ఎన్టీఆర్ విగ్రహానికి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయం నియోజకవర్గ ప్రజలు మరువరన్నారు. తమను ఇంచార్జ్ మోసం చేస్తున్నారని బహిరంగంగా ఆరోపించిన విషయం ఎవరైనా మరుస్తారా అంటూ ప్రశ్నించారు.. తనతో

2లో

## అంబేద్కర్ కు నివాళి అర్పించిన సబ్ కలెక్టర్



అగ్ని న్యూస్,మార్కాపురం(నవంబర్ 26): భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సబ్ కలెక్టర్ త్రివినాగ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ రచన తర్వాత దానిని

2లో

### డా. కందుల గౌతమ్ నాగి రెడ్డి

## ఇంటికి విచ్చేసిన దామచర్ల



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 26): ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కుటుంబ సమేతంగా శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో విరామం కోసం మార్కాపురం - దరిమడుగు గ్రామంలో డా. కందుల గౌతమ్ నాగి రెడ్డి గృహాన్ని సందర్శించి సేద తీరి అల్పాహారం సేవించారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు , కార్యకర్తలు దామచర్ల ను కలుసుకుని శాలువాతో సత్కరించి ,

2లో

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే లు

మొదటి పేజీ తరువాయి

(అగ్ని న్యూస్, ప్రకాశం జిల్లా)ఉమ్మడి ప్రకాశం జిల్లా కు చెందిన ముగ్గురు ఎమ్మెల్యే లు మంగళవారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లు విఐపి బ్రేక్ సమయం లో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం లో చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమం లక్ష్యంగా పని చేయడం కోసం శక్తిని ఇవ్వాలని ప్రార్థించామని తెలిపారు.

## ప్రశ్నించే గొంతు నొక్కడమే కూటమి ధ్యేయం

మొదటి పేజీ తరువాయి

పాటు నియోజకవర్గంలో పలువురు పోటీ చేశారని కానీ ప్రజల సమస్యలపై జరుగుతున్న అవినీతిపై ప్రశ్నిస్తున్నాను అన్న నెపం తో తనపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఇప్పటికి తనపై ఐదు కేసులు నమోదు చేశారని ఇది ఆరవదని దోర్నాల నుండి కూడామరో కేసు నమోదు అయినది పోలీసు వర్గాలు తెలిపినట్లు ఆయన తెలియజేశారు.. ఎన్ని కేసులు పెట్టుకున్న తాను బెదిరేది లేదని ప్రజలు మా వైపు ఉన్నారని ప్రశ్నిస్తూనే ఉంటానని సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి అన్నారు విలేకరుల సమావేశంలో ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డా. కందుల గౌతమ్ నాగి రెడ్డి ఇంటికి విచ్చేసిన దామచర్ల

మొదటి పేజీ తరువాయి

పుష్పగుచ్ఛము అందించారు . టీడీపీ యూత్ అధ్యక్షులు బొగ్గు శేఖర్ రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రామాంజులురెడ్డి , శివ రెడ్డి, సత్తి రెడ్డి, జవ్వాజి కృష్ణ రెడ్డి ,నాగేశ్వర్ రెడ్డి , అశోక్ రెడ్డి , రామకృష్ణ రెడ్డి , నర్సింహా రెడ్డి పలువురు అభిమానులు దామచర్ల ను కలిశారు.

## అంబేద్కర్ కు నివాళి అర్పించిన సబ్ కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

ఆమోదించిన రోజు నవంబర్ 26అని అన్నారు. అప్పటి నుంచి ప్రతి ఏటా నవంబర్ 26 ను రాజ్యాంగ దినోత్సవం నిర్వహిస్తున్నాం అని అన్నారు. రాజ్యాంగం మనందరికి పవిత్రమైన గ్రంథం అని అన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. నిర్వహించారు.






## వై పాలెం తెదేపా ఇన్చార్జి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపిడిఓ

అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 26): యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ను మార్కాపురం లోని వారి నివాసంలో మార్కాపురం ఎంపీడీవో బి. శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలు చర్చించుకుంటున్నారు. ఎరిక్షన్ బాబు ను కలిసిన వారిలో సీనియర్ అసిస్టెంట్ వి.శ్రీనివాస్ కూడా ఉన్నారు.

## అయ్యప్ప మాల దారుల సద్ది కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు



అగ్ని న్యూస్, కొనకనమిట్ల(నవంబర్ 26):మండలంలోని చిన్నారికట్ల అయ్యప్పస్వామి వారి దేవస్థానంలో అయ్యప్పస్వామి మాలదారులకు ఏర్పాటు చేసిన సద్ది కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు,కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.పూజాది కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సద్ది కార్యక్రమంలో పాల్గొన్నారు.వీరి వెంట పలువురు మండల వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## అధికారులకు ఇవి కనపడటం లేదా..?




- గిద్దలూరు పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 26): పట్టణం లోని ఆంధ్ర బ్యాంకు నుండి బ్యాంక్ ఆఫ్ ఇండియా వరకు ఇష్టా రాజ్యంగా రోడ్లపై వాహనాలు నిలుపుతున్నారు.ఈ ప్రాంతంలో ప్రధాన బ్యాంకులు, సచివాలయాలు, కళాశాలలు ఉండడం వలన పనుల నిమిత్తం వచ్చిన వారు గంటల తరబడి రోడ్లపైనే వాహనాలు నిలుపుతున్నారు. ఈ బిల్డింగ్ లు నిర్మించే సమయంలో కమర్షియల్ కట్టడాల అనుమతి తీసుకున్నారా? రెసిడెన్సులు కట్టడాలు అనుమతులు తీసుకున్నారా? కమర్షియల్ కట్టడాలు అనుమతి తీసుకుంటే వీటికి పార్కింగ్ స్థలాలు భవన యజమానులే నిర్మించుకోవాలి. రోడ్లపై ఇష్టారాజ్యంగా గంటలు తరబడి వాహనాలు నిలపడం వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 26): స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు, యువత ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని, దేశ ఔన్నత్యానికి కృషి చేయాలని, ప్రాథమిక విధులు, హక్కులు, బాధ్యతలు గుర్తెరిగి బాధ్యతగల పౌరులుగా ఈ సమాజంలో మెలగాలని ఆకాంక్షించారు. అలానే విద్యార్థులు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తతో మెలగాలని పాఠశాల స్థాయి నుంచి దేశభక్తి రాజ్యాంగం పట్ల అవగాహన అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, కళాశాల, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి, ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ అగ్రికల్చర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం



అగ్ని న్యూస్,మార్కాపురం(నవంబర్ 26): ఎన్ ఎస్ అగ్రికల్చర్ కళాశాల, ఉద్యాన కళాశాల, లా కళాశాలలో మంగళవారం 75 వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్ వి ఎస్ కే రెడ్డి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, కళాశాల అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా కమలా కాన్సెప్ట్ స్కూల్ లో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 26): స్థానిక కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు 75 రాజ్యాంగ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమల విద్యాసంస్థల కరస్పాండెంట్ వైస్ చైర్మన్ పెనుగొండ పవన్ కుమార్ ,కమలా కాన్సెప్ట్ హెడ్మాస్టర్ మద్దికుంట్ల పెద్ద పుల్లయ్య భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పవన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని, దేశ ఔన్నత్యానికి కృషి చేయాలని, ప్రాథమిక విధులు, హక్కులు, బాధ్యతలు గుర్తెరిగి బాధ్యతగల పౌరులుగా ఈ సమాజంలో మెలగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా హెడ్మాస్టర్ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తతో మెలగాలని పాఠశాల స్థాయి నుంచి దేశభక్తి రాజ్యాంగం పట్ల అవగాహన అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు 75 వ రాజ్యాంగ దినోత్సవంనకు గుర్తుగా 75 అనే సంఖ్య, రాజ్యాంగ పుస్తకం ఆకారంలో నిలుచున్నారు. తర్వాత దాదాపు 500 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థులు పట్టణంలోని నాలుగు ప్రధాన వీధులు గుండా ర్యాలీని నిర్వహించి, వందేమాతరం, భారత మాతా కీ జై అంటూ నినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం ఔన్నత్యాన్ని గురించి తెలియజేసి వివిధ రాష్ట్రాల ఆచార సాంప్రదాయ దుస్తులతో అలరించారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఎలక్షన్ నందు విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వారి యొక్క పాఠశాల విద్యార్థి నాయకుని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.


## జడ్ పి పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 26): స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో ముందుగా రాజ్యాంగ ప్రధాతలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఈ ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా నిలిచిందని ఈ రాజ్యాంగం బి.వి నారాయణ్ చేతుల మీదుగా అక్షర రూపం దాల్చిందని తెలియజేశారు. అక్షర రూపంలోకి మార్చే క్రమంలో 432 పానీలు విరిగాయని, అందులో నాలుగు నాలుగు దిక్కులను మూడు మూడు కాలాలను రెండు సూర్యచంద్రులను సూచికగా అవి ఉన్నంతవరకు భారత రాజ్యాంగం నిలిచి ఉంటుందని పేర్కొన్నారు.ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి కె.శర్వాణీ పాల్గొని రాజ్యాంగ నిపుణులు ప్రపంచ చరిత్రలో అద్భుతమైన రాజ్యాంగాన్ని రూపొందించి..మన దేశానికి ప్రపంచంలో అత్యంత ప్రజాస్వామ్య దేశంగా నిలిచేలా.. మనందరం స్వేచ్ఛగా జీవించేలా చేసారని.. ఫలాలను మనం అనుభవిస్తున్నామని స్ఫూర్తి సందేశం ఇచ్చారు.విద్యార్థుల అందరి చేత రాజ్యాంగ దినోత్సవం అక్షరాల రూపంలో మానవహారం నిర్వహించారు.వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు సాంఘిక శాస్త్ర అధ్యాపకులు ఎన్. వెంకటేశ్వర్లు ..డి.కొండయ్య.. యం.విజయభారతి.. వి.సక్రునాయక్ తదితరులు మాట్లాడుతూ రాజ్యాంగం అనేక సౌకర్యాలను కల్పించిందని ప్రతి ఒక్కరికి రాజ్యాంగం ద్వారా కొన్ని హక్కులు వచ్చాయని రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్క భారతీయుని కర్తవ్యం గా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. రాజ్యాంగ శాసనాలకు అందరూ లోబడి నడుచుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, బి.రత్నరాజు, జి.యల్ రమేష్, ఇతర ఉపాధ్యాయులు.. సిబ్బంది.. విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం



## - అంబేద్కర్ కు నివాళి అర్పించిన ఎమ్మెల్యే తాటిపర్తి

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(నవంబర్26): రాష్ట్రంలో అరాచక పాలనను ప్రశ్నిస్తే అణగదొక్కే రీతిలో రాజ్యాం
గానికి విరుద్ధంగా రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తూ కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందనిఎమ్మెల్యే తాటి
పర్తి చంద్రశేఖర్ ఆరోపించారు.75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో
రాజ్యాంగ ఉల్లంఘన కార్యక్రమం జరుగుతూనే ఉందన్నారు.గత ప్రభుత్వంలో ఐదు మందికి డిప్యూటీ సీఎం లు
గా దక్కిన గౌరవాన్ని ఈ కూటమి ప్రభుత్వంలో ఒక్కరే అధికార వ్యామోహంతో అధికారాన్ని స్వీకరించారని ఇది
రాజ్యంగ విరుద్ధమే అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం కేబినెట్ లో ఐదు మంది దళితులకు మంత్రి పదవులు కల్పిస్తే
కూటమి ప్రభుత్వం కేబినెట్ లో ఇద్దరు దళితులకు మాత్రమే మంత్రి పదవులు ఇచ్చారని ఇది రాజ్యాంగ విరుద్ధమే
అన్నారు. ప్రపంచ రాజకీయ చరిత్రలో పీఏసీ పదవి విపక్షానికి మాత్రమే అందజేస్తారు అన్నారు. కానీ అధికార
పక్షంలోని వ్యక్తికి పీఏసి పదవి  కట్టబెట్టి రాజ్యాంగాన్ని అపహస్యం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుం
దన్నారు. విపక్షం అనేది లేకుండా అధికారపక్షమే ఈ పద్దుల నిర్వహణను చేపడుతుందన్నారు. దీనివలన ప్రజాప
ద్దుల నుండి నిర్వహించే బాధ్యతలనుండి ప్రజలను దూరం చేస్తున్నారు అన్నారు. ఎన్ని అవకతవకలు జరిగిన ప్ర
శ్నించే నాథుడు ఉండరన్నారు. ప్రజలవైపున నిలబడి మాట్లాడే ప్రతిపక్షాన్ని ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడం
ప్రజలందరూ గమనించాలి అని ఎమ్మెల్యే తెలిపారు.పీఏసీ పదవిని ప్రతిపక్షాలకు  ఇవ్వకుండా చూశారు అంటే
ఈ దేశంలో బయటపడ్డ స్కామ్ లు అన్ని బోఫోర్సుకుంభకోణం, కామన్ వెల్త్ గేమ్స్ కుంభకోణం ,2జి స్పెక్టర్ కుం
భకోణం,కోల్డ్ మైన్స్ కుంభకోణం,హర్షత్ మెహతా కుంభకోణాలూ బయట పెట్టింది పిఏసి మాత్రమే అని ప్రతిప
క్షాలు ఉంటే ఇటువంటి అక్రమాలు అరాచకాలు చేపట్టిన బయటకు వస్తాయన్న దురుద్దేశంతోనే అధికార పక్షమే
స్వీకరించిందని అన్నారు. అధికార పక్షం అధికారాన్ని చేపట్టిన నాటినుండి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను చేపడు
తూనే ఉందన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ప్రజలచే ఎన్నుకోబడిన నాయకులను సైతం భయాందోళనలకు
గురి చేస్తుందంటే ఇంకా సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను
చిన్న సాధారణ  దళిత కుటుంబం నుండి వచ్చి ఒక ఎమ్మెల్యే గా మాట్లాడుతున్నాను అంటే అది రాజ్యాంగం నా
కు కల్పించినటువంటి హక్కు,రాజ్యాంగం ఇచ్చిన గొప్ప అవకాశం రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తి అని ఎమ్మెల్యే తెలి
యజేశారు.కూటమి ప్రభుత్వం వచ్చాక ఎక్కడ చూసిన రాజ్యాంగ ఉల్లంఘనలు చేస్తూ వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం
కలిగిస్తూ వారి హక్కులను కాలరాస్తూ,అక్రమ కేసులు బనాయిస్తూ,ఏ జైలు చూసిన  వైయస్సార్సీపీకి చెందిన కా
ర్యకర్తలు నాయకులతోపార్టీకి సంబందించిన వ్యక్తులతో  నింపుతుందని  ఇదా రాజ్యాంగాన్ని మీరు గౌరవించేది,
ఇదా మీకు ఉన్నటువంటి చిత్తశుద్ధి అంటూ ఆయన ప్రశ్నించారు.మీ పార్టీకి సంబందించిన వ్యక్తి ఎక్కడ ఎన్టీఆర్
బొమ్మకి ఉరి వేసుకొని ఆత్మహత్య యత్నం చేశాడు అంటే ఎంత రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతుందో అర్థం అవు
తుంద న్నారు.ఈ రాజ్యాంగం కొందరికోసమే అందరికోసం కాదు , కొన్ని మతాలకోసమే అందరికోసం కాదు అ
నే విధంగా కులాలని మతాలని రెచ్చగొట్టి,చిచ్చు పెట్టి మంటల్లో  కూటమి ప్రభుత్వం చలి కాచుకుంటున్నారని ఆ
యన విమర్శించారు.  రాజ్యాంగాన్ని అమలు పరచడంలో కూటమి ప్రభుత్వం ఏనాడో విఫలమైందని రాష్ట్ర ప్రజ
లు సైతం అధికారపక్షం వింత పోకడలను గమనిస్తూనే ఉన్నారని భవిష్యత్తులో వారికి బుద్ధి చెబుతారని ఆయన
తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, జడ్పిటిసి
చేదురి విజయభాస్కర్, రాష్ట్ర జిల్లా నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, మోర్తాల సుబ్బారె
డ్డి,  మూడమంచు బాల గురవయ్య,  సర్పంచి రామావత్ అరుణబాయి, సయ్యద్ జబీబుల్లా,  సర్పంచులు సత్య
నారాయణ రెడ్డి, ముసలారెడ్డి, కందూరి కాశీ విశ్వనాథ్, కందూరి గురు, కందూరి రామయ్య, ఒంగోలు సుబ్బారె
డ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ  దినోత్సవ వేడుకలు



అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 26): మండలం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయా
లలో భారత రాజ్యాంగ అవతరణ వేడుకలు నిర్వహించారు. తర్లుపాడు తహసీల్దార్
కార్యాలయంలో తహసీల్దార్ యూ విజయభాస్కర్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్
అంబేత్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అందులో భాగ
ంగా చెన్నారెడ్డి పల్లి గ్రామం సచివాలయం లో భారత రాజ్యాంగ అవతరణ సందర్భ
ంగా డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా
మాట్లాడుతూ భారతదేశం ప్రతి ఏడాది నవంబర్ 26 న రాజ్యాంగ దినోత్సవం లే
దా సంవిధాన్ దివస్‌గా జరుపుకుంటుందని, ఈ ప్రత్యేకమైన రోజు, భారత రాజ్యాం
గం 1949 నవంబర్ 26 న దత్తత పొందిన ఘట్టాన్ని గుర్తుచేసుకుంటుంది.ఆ రో
జున రాజ్యాంగ అసెంబ్లీ రాజ్యాంగాన్ని ఆమోదించింది. అయితే అది 1950 జనవ
రి 26 న అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి పల్లి సచివా
లయ సిబ్బంది పంచాయితీ కార్యదర్శి గీత, వి ఆర్ ఓ శివ, సర్వేయర్ మస్తాన్ రెడ్డి,
వి ఏఓ విష్ణు, డిజిటల్ అసిస్టెంట్ రవికుమార్, మహిళా పోలీస్ మౌనిక, ఏయన్
యం స్రవంతి, యం ఎల్ హెచ్ పి హెప్సిబా పాల్గొన్నారు.


## వి హెచ్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(నవంబర్26): వికలాంగుల హక్కుల పోరాట సమితి
ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య ఆద్వర్యంలో
అర్హత ఉన్న ప్రతి వికలాంగుడికి సింగిల్ రేషన్ కార్డు మంజూరు చేయాలనీ, ప్రభు
త్వ బంజర్ భూమి లో తొలి ప్రాధాన్యత వికలాంగుల కు ఇవ్వాలనీ, ప్రతి వికలాం
గుల కు అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేయాలనే డిమాండ్ల పరిష్కారం
కోసం యర్రగొండపాలెం తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్ర
మం లో నియోజక వర్గ అధ్యక్షులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య, నియోజక వర్గ ప్ర
ధాన కార్యదర్శి కనమాల కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు చెదురి సుధాకర్, డి. వె
ంకటనారాయణ, టి. బ్రహ్మరెడ్డి, ఎస్. నాసర్ వలి, ఏ. శ్రీను, టి. వెంకటేశ్వర్లు ల
తో పాటు తోటి వికలాంగులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే  only soft copy

## మురారిపల్లి, కాశికుంటతండా లో పొలం పిలుస్తుంది కార్యక్రమం




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(నవంబర్26): మండలంలోని మురారిపల్లి, కాశికుంట తండా గ్రామాలు లోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న కంది,మినుము, మిరప పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి,అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. వి. శేషారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కంది పంట పూత, పిందే దశలో ఉంది అని, ఈ దశలో అకుచుట్టు పురుగు, మారుకామచ్చల పురుగు ఎక్కువ ఆశించే అవకాశం ఉంది అని తెలియజేసారు.అకుచుట్టు పురుగు ఆకులను,పూతను చుట్టగా చుట్టుకొని లోపల ఉండి గీకి తింటాయని నివారణకు 2 మీ.లీ క్వినాల్ ఫాస్ 1 లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకొని నివారించుకోవాలని తెలియజేసారు.అదేవిదంగా మారుకామచ్చల పురుగు మొదటి రెండు దశల్లో పూ మొగ్గల లోపలే ఉండి తినివేస్తాయనీ తరువాత దశలో లేత ఆకులను ,పూతను ,లేత పిందెలను, కాయలను కలిపి గుడుగా చేసుకొని కా అడుగు భాగాన చిన్న రంధ్రం చేసి లోపలి వెళ్లి కయలలోని గింజలను తిని నష్ట పరుస్తాయని తెలియజేసారు. నివారణకు ఎసిఫేట్ 1గ్రాము లేక థయోడికార్బ్ 1 గ్రాము లేక నోవాల్యురాన్ (రీమాన్) 1 మీ.లీ. లీటరు నీటికి కలిపి మందులను మార్చి మార్చి వారానికి ఒకసారి పిచికారి చేసుకొని మచ్చల పురుగును నివారించుకోవచ్చు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.వి శేషారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎల్. మాల్యాద్రి రెడ్డి ,డి. ధనేశ్వర నాయక్ ఆయా గ్రామ విఏఏ లు ఆర్.స్వాతి బాయ్,యస్ . జాషువ ఆయా గ్రామ రైతు సోదరులు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏఐసిహెచ్ఆర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దిన వేడుకలు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం( నవంబర్26): ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చేదూరి కన్నా, ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ జబిబుల్లా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కిషోర్, తిమోతి, యుగంధర్, కోటి, డాక్టర్ చిన్న బాబు, చేదురి గంగయ్య , తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆధ్వర్యంలో రచించబడిన రాజ్యాంగం కల్పించినటువంటి మానవ హక్కులు ఉల్లంఘనకు గురికాకుండా తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. అలాగే రాజ్యాంగం కల్పించిన మానవ హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరిగిన ప్రభుత్వం వెంటనే ప్రతిస్పందించాలని తెలియజేశారు. ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగం కల్పించినటువంటి హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.



## ఎపిఓ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి




అగ్నిన్యూస్,మార్కాపురం(నవంబర్26): రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని ఏపీవో సంఘం జిల్లా అధ్యక్షులు జీవరత్నం మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత వి.ఆర్ అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని దేశ ఔన్నత్యానికి కృషి చేయాలని ప్రాథమిక హక్కులు విధులు బాధ్యతలు గుర్తుతెరగాలని బాధ్యతగల పౌరులుగా ఈ సవరాజంలో మెలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సంఘం వైస్ ప్రెసిడెంట్ పోలయ్య, చక్రి, రాము, మహాసభ నాయకులు పండిట్ కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంటల నమోదు తప్పనిసరి - ఏఓ వెంకటేశ్వర్లు



అగ్నిన్యూస్,తర్లుపాడు(నవంబర్26): మండలంలో పంటలను సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంటల నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని నాగేండ్లముడుపు, తుమ్మలచెరువు గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి టి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ సీజన్ నందు రైతులు సాగుచేసిన పంటలన్నింటినీ రైతు సేవా కేంద్రాలలో ఈ క్రాప్ నమోదు చేయటం జరుగుతుందనీ అన్నారు. పంటలు సాగు చేసిన రైతులందరు తప్పని సరిగా పంట నమోదుచేయించుకొవాలని తెలిపారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని కూడా రైతులు ఉపయోగించు కోవాలని తెలిపారు. అలానే క్షేత్ర సందర్శనలో మినుము పంటలలో హాలో మరుకా మచ్చల పురుగును గమనించడం జరిగిందని,దీనినివారణకు నొవాల్యురాన్ 10 ఈ సి 120 మీ.లీ (లేదా) ఇమామెక్టిన్ బెంజోయేట్ 5% ఎస్ జి 100 గ్రాములు (లేదా) ఇండోక్సాకార్బ్ 14.5% ఎస్ సి 100 మీ.లీ(లేదా)క్లోరంట్రానిలిప్రోల్ 18.5 % ఎస్ సి ం లాంబ్డా-సైహాలోత్రిన్ 2.5 % ఈ సి 100 మీ.లీ ఎకరాకు పిచికారి చేసుకొనవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ దేవేంద్ర గౌడ్ , గ్రామ సహాయక సిబ్బంది సుబ్బమ్మ, పుణ్యవతి, శ్రీనివాస రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# కోలభీమునిపాడు, జమ్మనపల్లిలో పొలం పిలుస్తుంది




అగ్నిన్యూస్,మార్కాపురం(నవంబర్26): మంగళవారం మండలంలోని కోలభీమునిపాడు, జమ్మనపల్లి గ్రామాల యందు పొలంపిలుస్తుంది కార్యక్రమం ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. మిరప, ప్రత్తి పొలాలను రైతులతో కలిసి సందర్శించారు. మిరప, ప్రత్తి పంటల యందు రైతులు ఆచరించవలసిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగింది. తదుపరి కోలభీమునిపాడు, జమ్మనపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి రైతులు రబీ సీజన్లలో సాగు చేస్తున్న పంటలు శనగ, మిముము, మొక్కజొన్న, జొన్న, మిరప వంటి పంటలకు డిసెంబర్ 15, వరి పంటకు డిసెంబర్ 31వ తారీకు వరుకు ఫసల్ బీమా తుది గడువుగా ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని తెలిపారు. కావున ఆయా పంటలు సాగు చేసిన రైతులు సి.యస్.సి సెంటర్ల ద్వారా భీమా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మనపల్లి వీ.యస్.ఏ సంధ్యా, కోలభీమునిపాడు, జమ్మనపల్లి గ్రామాలకు సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

# అపార్ కార్డుల పై సమీక్ష నిర్వహించిన ఎంఈఓ 2 సుబ్రమణ్యం



అగ్నిన్యూస్,పెద్దారవీడు(నవంబర్26): మండల విద్యా వనరులు కార్యాలయం నందు ఎంఈఓ ఎస్ వి సి హెచ్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన విద్యా సంబంధిత కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అపార్ కమిటీ సభ్యులు, సి ఆర్ పి లు ఎం ఐ ఎస్ , డేటా ఎంట్రీ, టీచ్ టూల్ అబ్జర్వర్ రీ పాల్గొన్నారు. పెద్దారవీడు మండలంలో 6,162 మంది విద్యార్థులకుగాను 4210 మంది విద్యార్థులకు జనరేట్ అయినట్లు మిగిలిన వారికి ఆధార్ కార్డు సమస్యల వలన నమోదు నందు జాప్యం జరుగుతున్నట్టు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి మొబైల్ ఆధార్ సెంటర్ ను మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దారవీడు నందు ఏర్పాటు చేయవలసిందిగా ఎంపీడీవో ని కోరగా ఆయన వెంటనే తగిన ఏర్పాట్లు చేసి రేపు ఏనుగుల దిన్నెపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొబైల్ ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయించారు.మనబడి మన భవిష్యత్తు కార్యక్రమము, ఇతర విద్యా సంబంధమైనటువంటి అన్ని అంశాలపై సమీక్షించారు.ఈ కార్యక్రమంలో అపార్ కమిటీ సభ్యులు గొట్టం కృష్ణారెడ్డి , ఆర్ పి బి శ్రీనివాస్, శ్రీరామ్ శెట్టి, చందలూరు శ్రీనివాస్, ప్రవీణ్, వీరాంజనేయులు మస్తాన్ రమేష్ లు పాల్గొన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు పనిచేస్తూ అన్ని అంశాల్లో మండలాన్ని ముందంజలో ఉంచాలని కోరారు.ఆధార్ కార్డు నందు డేట్ అఫ్ బర్త్ కరెక్షన్స్ మొదలైన విషయాలకు విద్యార్థులు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# విద్యార్థినులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ పై అవగాహన




అగ్ని న్యూస్,మార్కాపురం(నవంబర్ 26): మార్కాపురం లోని రెడ్డి మహిళా కళాశాలలో విద్యార్థినులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ తో సహా పలు విషయాలపై పట్టణ టూ టౌన్ ఎస్సై డా. రాజమోహన్ రావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని సెల్ ఫోన్ ఉపయోగించే ప్రతీ ఒక్కరూ అపరిచితుల నుండి వచ్చే సందేశాలు, లింక్ ల పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని వాటికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు చెప్పారు.

# రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకోవాలి




అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్26): మంగళవారం కోర్టుల ప్రాంగణంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు నందు ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ మాట్లాడుతూ స్వతంత్రం తీసుకురావడానికి పాటుపడిన దేశభక్తులందరినీ స్మరించుకోవడం మన కర్తవ్యమని, అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంను రచించడానికి ఎంతో కష్టపడ్డారని ,ఆయన చేతులలో మెరుగులు దిద్దుకున్న రాజ్యాంగము 1949వ సంవత్సరం నవంబర్ 26వ తేదీన ఆవెాదం పొందిన సందర్భంగా జాతీయ న్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని, భారతదేశంలోని పౌరులందరికీ రాజ్యాంగం ద్వారానే హక్కులు బాధ్యతలు ఏర్పడ్డాయని, ప్రజలందరూ రాజ్యాంగం ప్రకారమే నడుచుకోవాలన్నారు. అలాగే వరకట్న వ్యతిరేక దినోత్సవం కూడా జరుపుకుంటున్నామని, వరకట్నం ఇవ్వటం, తీసుకోవడం చట్టరీత్యా నేరమని, కావున ప్రజలందరూ ఈ నిజాన్ని గ్రహించి మెలగాలన్నారు. పురుషులతో సమానంగా స్త్రీలు కూడా ప్రతి రంగంలోనూ రాణిస్తున్నారని, కట్నాల పేరుతో స్త్రీలను కించపరచ కూడదన్నారు. ప్రస్తుత సమాజంలో పురుషులు, స్త్రీలు సమానమే అన్నారు. ఆడవారిని గౌరవించడం, పురుషులలో సమానంగా చూడటం ప్రజలందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి .మేరీ సారా దానమ్మ, న్యాయవాదులు పి .రాజశేఖర్ రెడ్డి,డి.సంగీత రావు, వి.వి రామిరెడ్డి, ఎం రంగారెడ్డి ,సిహెచ్ పోలయ్య మరియు కక్షిదారులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



### – రూరల్ ఎస్సై అంకమ్మరావు

అగ్ని న్యూస్,మార్కాపురం(నవంబర్ 26): ద్విచక్ర వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామీణ ఎస్ఐ అంకమ్మరావు హెచ్చరించారు మంగళవారం మండలం లోని దరిమడుగు గ్రామం వద్ద సిబ్బందితో కలిసి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.రోడ్డుపై వచ్చిపోయే వాహనాల డ్రైవర్లకు బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీలు నిర్వహించారు.మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, అలా చేస్తే బాధ్యులపై కేసుల నమోదు చేస్తాం అని అన్నారు.

## గొంతు ఎండిపోతుంది..!

## గుక్కెడు నీళ్ళు ఇవ్వండి సారూ...!!



అగ్నిన్యూస్,పెద్దారవీడు(నవంబర్26): మండలంలోని తంగిరాలపల్లి గ్రామంలో తాగునీరు లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. గ్రామంలోని మసీదు దగ్గర ఉన్న బోరు లోని మోటర్ పాడై పోయి సుమారు 20 రోజులైనా అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదు. గ్రామంలో ఉండే ప్రజలు నీరు లేక పొలంలో ఉన్న బోర్ల దగ్గరికి వెళ్లి తెచ్చుకుంటున్నారు. గ్రామంలో నీటి సమస్యను సంబంధిత మండల అధికారులు తీర్చాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. గ్రామంలో ఉండే ఎస్సీ కాలనీలో నీరు లేక అక్కడ నివసించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను త్వరితగతిన తీర్చాలని గ్రామపంచాయతీ లోని ప్రజలు వేడుకొంటున్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)